# బీజేపీవి శిఖండి రాజకీయాలు

- గవర్నర్లతో రాజకీయాలు తగవు
- ఎరుకలు, విశ్వబ్రాహ్మణులకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చాం
- వారి నియామకాన్ని అడ్డుకోవడం తగదు: హరీశ్‌రావు
- గిరిజన సంక్షేమానికి భారీగా నిధులు: మంత్రి సత్యవతిరాథోడ్
- మెదక్‌లో ఎరుకల సాధికారత పథకం ప్రారంభం



మెదక్‌లో ఎరుకలకు ఎంపర్‌మెంట్ పత్రాలు అందజేస్తున్న మంత్రులు హరీశ్‌రావు, సత్యవతి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి తదితరులు

మెదక్, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గవర్నర్లను అడ్డం పెట్టుకుని శిఖండి రాజకీయాలకు పాల్పడుతున్నదని మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. గవర్నర్లతో ఇలాంటి నీచ రాజకీయాలు చేయించడం తగదని హితవు పలికారు. గురువారం మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రూ. 60 కోట్లతో ఎరుకల సాధికారత పథకాన్ని ఆ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డితో కలిసి హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మొదటిసారి ఎరుకల సామాజికవర్గ అభివృద్ధికి సొసైటీలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఆ సామాజిక వర్గం నుంచి అప్పుడెప్పుడో కుర్రా సత్యనారాయణ గెలిచారని, తర్వాత మరెప్పుడూ వారికి పదవులు రాలేదని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకునే సీఎం కేసీఆర్.. ఆ సామాజికవర్గం నుంచి సత్యనారాయణకు, విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గం నుంచి దాసోజు శ్రవణ్‌కు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారని గుర్తు చేశారు. వీరిని కూడా గవర్నర్ తిరస్కరించారని ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్ వ్యవస్థను బీజేపీ భ్రష్టు పట్టిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వబ్రాహ్మణ, ఎరుకుల సామాజికవర్గాలు బీజేపీకి గుణపాఠం చెప్పాలని మంత్రి హరీశ్ పిలుపునిచ్చారు.

### బీఆర్‌ఎస్ నిషేధిత పార్టీనా?

గత 50 ఏండ్లలో కాంగ్రెస్ ఎప్పుడైనా.. ఎక్కడైనా ఎరుకుల సామాజిక వర్గానికి పదవులు ఇచ్చిందా? అని మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ ఆ అవకాశం ఇస్తే ఎందుకు తిరస్కరించారని, తమది ఏమైనా నిషేధిత పార్టీనా? అని గవర్నర్‌ను నిలదీశారు. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ వారికి నామినేటెడ్ పదవులు కట్టబెట్టారని, ఆ రాష్ట్రానికి ఒక నీతి, తెలంగాణకు మరో నీతా? అని మండిపడ్డారు. గతంలో చంద్రబాబు పందులను, మేకలను బ్యాన్ చేస్తే.. చివరకు అందరు కలిసి ఆయనను బ్యాన్ చేశారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే ఎరుకల ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించుకున్నామని వివరించారు. ఇంకా రూ.కోటిన్నర కావాలని ఎరుకల సంఘం సభ్యులు కోరగా తప్పకుండా ఇస్తానని హామీనిచ్చానని తెలిపారు. సిద్దిపేట, మెదక్, సంగారెడ్డిలో ఎరుకుల ఆత్మగౌరవ భవనాలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

### గిరిజన సంక్షేమానికి భారీగా నిధులు

గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఇస్తున్నదని మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. గిరిజనులకు 6 నుంచి 10 శాతం రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. గిరిజనులకు పోడు భూములు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. ఈసారి బడ్జెట్‌లో ఎరుకల సాధికారతకు రూ.60 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. దీనిని రూ.100 కోట్లకు పెంచేలా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని మంత్రి సత్యవతి తెలిపారు.

## నేటి నుంచి సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల

- ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ): కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా నీటిని శుక్రవారం నుంచి నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద ఉన్న వరి పొలాలకు విడుదల చేయాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. నల్లగొండ, ఖమ్మం జిల్లాల పరిధిలో నాగార్జునసాగర్ ఆయకట్టు కింద సరైన వర్షాలు లేకపోవడం వల్ల, వేసిన వరి పంట దెబ్బతినే ప్రమాదం ఏర్పడిందని ఆ ప్రాంతాల రైతాంగం, శాసనసభ్యులు, మంత్రులు ముఖ్యమంత్రికి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో గురువారం సీఎం కేసీఆర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ వాటా కింద కృష్ణా జలాల్లో మన వాటా నీటిని శుక్రవారం నుంచి నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద ఉన్న వరి పొలాలకు విడుదల చేయాలని నిర్ణయించారు. మరో 20 రోజుల తర్వాత మరో తడి కోసం నీటిని విడుదల చేయనున్నట్టు సీఎం తెలిపారు. వానలు లేక సాగర్ రిజర్వాయర్‌లో ఆశించిన మేరకు నీటి నిల్వలు లేని కారణంగా, సాగునీటిని ఒడుపుగా, పొదుపుగా వాడుకొని వరి పంటను కాపాడుకోవాలని ముఖ్యమంత్రి రైతాంగానికి పిలుపునిచ్చారు. సాగర్ ఎడమ కాలువ నీళ్లు విడుదల చేస్తున్న నేపథ్యంలో.. ఆయా జిల్లాల మంత్రులు, శాసనసభ్యులు తమ నియోజకవర్గాలలో పర్యవేక్షిస్తూ, రైతుల చివరి పొలాలకు, చివరి ఆయకట్టు దాకా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.


SREENIDHI EDUCATIONAL GROUP | SREENIDHI INSTITUTE OF SCIENCE AND TECHNOLOGY | SNIST AUTONOMOUS

(An Autonomous and NAAC A+ Grade Institution)
Yamnampet (V), Ghatkesar (M), Medchal (Dist), Telangana - 501 301
Website: www.sreenidhi.edu.in

**Notification for MBA Category 'B' & Spot Admission 2023-2024**

Applications are invited for admission into MBA programme on or before October 9, 2023 (Monday) at the college. Please bring all original certificates along with the tuition fee, which is ₹100,000 /- per year, and the special fee.

Date: 05.10.2023 — Sd/- Secretary / Correspondent




### లోకేశ్వర్‌రావుకు ఏషియా బెస్ట్ రీసెర్చర్ అవార్డు

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ): ప్రముఖ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ లోకేశ్వర్‌రావు సజ్జాకు మరో అరుదైన గౌరవం దక్కింది. మహిళల్లో 'కరోనరీ ఆర్టరీ బైపాస్' సర్జరీలపై డాక్టర్ సజ్జా జరిపిన అధ్యయన ఫలితాలను ఇండియన్ జర్నల్ ఆఫ్ థొరాసిక్ అండ్ కార్డియోవాస్కులర్ సర్జరీ పత్రిక ప్రచురించింది. ఏషియన్ ఇంటర్నేషనల్ రీసెర్చ్ సంస్థ డాక్టర్ లోకేశ్వర్‌రావుకు తమిళనాడులో ఈ నెల 3న 'ఏషియా బెస్ట్ రీసెర్చ్ అవార్డ్ ఇన్ కార్డియాక్ సర్జరీస్'ను ప్రదానం చేసింది. ఇటీవలే సజ్జాకు ఇండియన్ ఐకాన్ అవార్డు వరించింది.

# ఒక్కో కార్మికుడికి 1.53 లక్షలు

- సింగరేణి దసరా బోనస్ 16న చెల్లింపు
- లాభాల వాటాగా 711.18 కోట్లు పంపిణీ
- సింగరేణి సీఎండీ శ్రీధర్ వెల్లడి



**కార్మికులు పనిచేసిన పనిదినాల ఆధారంగా బోనస్ లెక్కింపు ఇలా**

| | |
|---|---|
| భూగర్భ గని ఉద్యోగులకు రోజుకు | రూ.749.58 |
| ఓపెన్‌కాస్ట్ గనులు, ఇతర సర్ఫేస్ శాఖలు | రూ.627.41 |
| ఇతర విభాగాలు, శాఖల్లో పనిచేసేవారికి | రూ.578.69 |

హైదరాబాద్, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ): సింగరేణి కార్మికులకు దసరా కానుకగా లాభాల వాటా బోనస్ కింద రూ.711.18 కోట్లను ఈ నెల 16న చెల్లించనున్నట్టు సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ప్రకటించిన విధంగా సింగరేణి సంస్థ నిరుడు సాధించిన రూ.2,222.46 కోట్ల లాభంలో 32 శాతాన్ని దసరా పండుగకు వారం రోజుల ముందే చెల్లిస్తున్నట్టు తెలిపారు. సగటున ఒక్కో ఉద్యోగికి రూ.1.53 లక్షల వరకు లాభాల బోనస్ అందుతుందని చెప్పారు. సింగరేణి సంస్థను లాభాల దిశగా నడిపిస్తున్న కార్మికులకు గతంలో కన్నా ఎక్కువ శాతాన్ని లాభాల వాటాగా ప్రకటించిన సీఎం కేసీఆర్‌కు సింగరేణి ఉద్యోగుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. బోనస్ చెల్లింపుపై డైరెక్టర్ ఎన్ బలరామ్ గురువారం సర్క్యులర్ జారీ చేశారు.

### హాజరు ప్రకారం లాభాల్లో వాటా

గత ఆర్థిక సంవత్సరంలో విధులు నిర్వర్తించిన 46,326 మంది సింగరేణి ఉద్యోగులకు వారు పనిచేస్తున్న గని, శాఖ ఆధారంగా బోనస్ చెల్లిస్తారు. ఎక్కువ హాజరు ఉన్నవారికి ఎక్కువ మొత్తంలో బోనస్ లభిస్తుంది. భూగర్భ గని ఉద్యోగులకు రోజుకు రూ.749.58 చొప్పున వారు పనిచేసిన మొత్తం రోజులకు లెక్కగట్టి చెల్లిస్తారు. ఓపెన్‌కాస్ట్ గనులు, ఇతర సర్ఫేస్ శాఖల్లో పనిచేసే వారికి రూ.627.41 చొప్పున, మిగిలిన విభాగాలు, శాఖల్లో పనిచేసేవారికి రోజుకు రూ.578.69 చొప్పున అందేస్తారు. మొత్తం మీద ఒక్కో కార్మికునికి సగటున రూ.1,53,516 వరకు బోనస్ పొందే అవకాశం ఉన్నది. దీపావళి బోనస్ (ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీం బోనస్)ను కూడా ఆ పండుగకు ముందే చెల్లిస్తామని శ్రీధర్ ప్రకటించారు. ఈ మొత్తం సుమారు రూ.300 కోట్ల వరకు ఉంటుందని అంచనా. సగటున ఒక్కో కార్మికుడు రూ.76,500కి పైగా పొందే అవకాశం ఉన్నది. ఇటీవల చెల్లించిన వేజ్‌బోర్డ్ బకాయిలు రూ.1,450 కోట్లలో ఒక్కో కార్మికుడికి సగటున రూ.3.65 లక్షలు, ఇప్పుడు చెల్లిస్తున్న దసరా బోనస్, ఆపై చెల్లించే దీపావళి బోనస్ కలుపుకొని ఈ సంవత్సరం ఒక్కొక్కరికి సగటున రూ.6 లక్షల వరకు వారి ఖాతాల్లో జమ అవుతాయి. ఇది కార్మికుల కష్టార్జితం కనుక భవిష్యత్తు అవసరాలకు దాచుకోవాలని, సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. ఇదే స్ఫూర్తితో కష్టపడితే ఈ ఏడాది 720 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకుంటామని, తద్వారా రూ.3,500 కోట్ల లాభాలు సాధించే అవకాశం ఉంటుందని, దీనితో మరింత లాభాల వాటా లభిస్తుందని శ్రీధర్ పేర్కొన్నారు.


**TELANGANA STATE POWER GENERATION CORPORATION LIMITED**
VIDYUT SOUDHA :: HYDERABAD – 500 082.

**T.No.e-21/CEG/SEG-I/E3A8/KTPP Stg-I/TSGENCO/2023-24**
KTPP – CHP – Design, Engineering, Supply, Erection, Testing & Commissioning of New 2000 KL storage capacity HFO tank in place of damaged existing HFO tank of size 7.5 Mtrs height, 10 Mtrs radius at Kakatiya Thermal Power Project Stage-I as per design & fabrication code:Is-803 duly dismantling the existing HFO tank at Chelpur, Jayashankar Bhoopalapally Dist. Value of the works: ₹ .3,10,00,000/-. Scheduled Open & Closing Date: **10.10.2023 at 10:00 Hrs & 30.10.2023 at 15:00 Hrs.**

**T.No.e-08/CGM(IS&ERP)TSGENCO/2023-24**
Providing warranty & support services under CAMC (Comprehensive Annual Maintenance Contract) for HP make TSGENCO ERP Production Servers, Storage and its related hardware and software of TSGENCO available at State Data Centre, YSR Bhavan for a period of one year. Value of the works: ₹ .91,76,913/-. Scheduled Open & Closing Date: **29.09.2023 at 19:00 Hrs & 13.10.2023 at 14:00 Hrs.**

**T.No.e-05/ED/Civil/Hydel/TSGENCO/2023-24**
SGPP – Construction of Compound Wall around the boundary of TSGENCO land on Right side of PWD road towards Patancheru in Shankarpally Village & Mandal of R.R.Dist. Value of the works: ₹ .1,12,93,285/-. Scheduled Extended up to: **17.10.2023 at 16:00 Hrs.**

**T.No.e-04/CE/TPC/SE-I/EME-16/BTPS/TSGENCO/2023-24**
BTPS (4x270MW) – New conveying system for diversion of raw coal from the existing crusher house to stock the raw coal near chain conveyors area and construction of space frame structure raw coal storage shed at Bhadradri Thermal Power Station, Manuguru, Bhadradri Kothagudem Dist. Value of the works: ₹ .109.43 Crs. Scheduled Open & Closing Date: **26.09.2023 at 16:00 Hrs & 06.11.2023 at 16:00 Hrs.**

**T.No.e-19/CEG/SEG-II/E4A12/KTPS-VII Stage/IAR Insurance/ 2023-24**
KTPS-VII Stage – Providing of Insurance Coverage to the assets of KTPS VII Stage (1x800 MW)/ Unit-12 under 'Industrial All Risk Policy" and arranging insurance coverage for Standalone Public Liability and Terrorism for entire plant of KTPS-VII Stage for a period of one year from 26.12.2023 @ 00:00 Hrs to 25.12.2024 @ 24:00 Hrs. Value of works: ₹ .3,14,74,256/-. Scheduled Open & Closing Date: **27.09.2023 at 18:00 Hrs & 19.10.2023 at 12:00 Hrs.**

For further Details: " www.tsgenco.co.in, https://tender.telangana.gov.in


# నర్సులు.. ఇక 'ఆఫీసర్లు'

- హోదా మార్చుతూ ప్రభుత్వం నిర్ణయం
- అభినందలు తెలిపిన మంత్రి హరీశ్
- హర్షం వ్యక్తం చేసిన నర్సింగ్ సంఘాలు
- సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కోఠిలోని నర్సింగ్ కౌన్సిల్ వద్ద సంబురాలు చేసుకుంటున్న నర్సింగ్ ఆఫీసర్స్

హైదరాబాద్, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న నర్సులకు ప్రభుత్వం తీపికబురు అందించింది. ప్రభుత్వ దవాఖానల్లో విధులు నిర్వహిస్తున్న నర్సింగ్ సిబ్బంది హోదాను ఉన్నతీకరించింది. వారి గౌరవం మరింత పెంచేలా ప్రస్తుత వృత్తి పేరును ఉన్నతీకరించాలని నర్సులు ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని.. వివిధ హోదాల్లో పేర్లు మార్చుతూ 'ఆఫీసర్లు'గా ఖరారు చేసింది. తాజా నిర్ణయం ప్రకారం ఇకపై స్టాఫ్ నర్సును నర్సింగ్ ఆఫీసర్‌గా, హెడ్ నర్సును సీనియర్ నర్సింగ్ ఆఫీసర్‌గా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-2ను డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్‌గా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-1ను చీఫ్ నర్సింగ్ ఆఫీసర్‌గా మార్పులు చేసింది. వైద్యారోగ్యశాఖతోపాటు, ఇతర శాఖల్లో విధులు నిర్వర్తించే నర్సింగ్ సిబ్బందికి ఈ మార్పులు వర్తిస్తాయని ఆదేశాల్లో పేర్కొన్నది. పబ్లిక్ హెల్త్ విభాగంలోని దవాఖానల్లో పనిచేసే పబ్లిక్ హెల్త్ నర్స్ పోస్టును పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్‌గా, డిస్ట్రిక్ట్ పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ పోస్టును యథాతథంగా ఉంచింది.

### సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం

హోదా మార్పు పట్ల నర్సులు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎంతోకాలంగా హోదా మార్పు కోసం ఎదరుచూస్తున్న రాష్ట్ర నర్సింగ్ సమాజానికి ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు తీపికబరు అందించారని, తమ గౌరవాన్ని మరింత పెంచారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామని చెప్పారు. గురువారం కోఠిలోని నర్సింగ్ కౌన్సిల్ వద్ద సంబురాలు జరుపుకున్నారు. ఉస్మానియా దవాఖానలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1874లో మద్రాస్ రాష్ట్రంలో 'నర్సు'ల పేరుతో నియామకం మొదలైందని, 1919లో 'సిస్టర్స్/స్టాఫ్‌నర్స్'గా పిలవడం ప్రారంభమైందని అన్నారు. 1956లో స్టాఫ్ నర్స్ అని హాస్పిటల్ స్టాండింగ్ ఆర్డర్‌లో పేర్కొన్నారని చెప్పారు. అప్పటినుంచి సుమారు 70 ఏండ్ల తర్వాత తమ హోదా మార్పు జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయంతో సమాజంలో నర్సుల గౌరవం మరింత పెరుగుతుందని అన్నారు. ఇదే సమయంలో ప్రభుత్వ దవాఖానల్లో పనిచేస్తున్న ప్రతి నర్సింగ్ ఆఫీసర్ బాధ్యత కూడా పెరుగుతుందని చెప్పారు. ఉత్సాహంతో మరింత మెరుగైన సేవలను అందిస్తామన్నారు. కార్యక్రమంలో నర్సింగ్ డీడీ విద్యుల్లత, ఏడీ విజయనిర్మల, నర్సింగ్ కౌన్సిల్ రిజిస్ట్రార్ విద్యావతి, ఉస్మానియా హాస్పిటల్ గ్రేడ్-1 సుజాత రాథోడ్, నర్సింగ్ ఆఫీసర్లు లక్ష్మణ్ రుడావత్, విద్యాసాగర్, రవి నాయక్, కృష్ణ, నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యదర్శి నగేశ్, నిమ్స్ నర్సింగ్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### నమ్మకాన్ని మరింత పెంచండి


ప్రభుత్వ నర్సింగ్ సిబ్బందికి శుభాకాంక్షలు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు, మీ గౌరవాన్ని మరింత పెంచేలా పోస్టుల పేర్లు ఉన్నతీకరిస్తూ తెలంగాణ ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకున్నది. ప్రేమ, ఆప్యాయతతో కూడిన వైద్య సేవలు ప్రజలకు అందించి ప్రభుత్వ దవాఖానలపై ఉన్న నమ్మకాన్ని మరింత పెంపొందించాలని ఆకాంక్షిస్తున్నాను.

- మంత్రి హరీశ్ రావు

మరిన్ని వార్తలకు www.ntnews.com చూడండి

# దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ

- ఐజేయూ, టీయూడబ్ల్యూజే సభలో వక్తల ఆందోళన
- ఢిల్లీలో మీడియా సంస్థలపై దాడులకు ఖండన




హైదరాబాద్‌లో నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు, వివిధ రంగాల ప్రముఖులు

హైదరాబాద్, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ): పాలకులు మీడియా స్వేచ్ఛను హరించడమంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఢిల్లీలో మీడియా సంస్థలపై, జర్నలిస్టులపై జరిగిన దాడులను నిరసిస్తూ హైదరాబాదులో గురువారం ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్, టీయూడబ్ల్యూజే, దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ సర్కిల్‌లో ఐజేయూ అధ్యక్షుడు కే శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని ముక్తకంఠంతో ఖండించారు. కేంద్రం అప్రకటిత ఎమర్జెన్సీని అమలుచేస్తూ మీడియా మీద, పౌర సంస్థల మీద ఉక్కుపాదం మోపుతున్నదని మండిపడ్డారు. న్యూస్‌క్లిక్ పోర్టల్ కార్యాలయంపై, అందులో పనిచేస్తున్న 47 మంది జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసులు దాడులు జరిపిన తీరు దిగ్భ్రాంతి కలిగిస్తున్నదని అన్నారు. కఠినమైన ఉపా చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నామని చెప్తున్న పోలీసులు ముందుగా ఎఫ్‌ఐఆర్ ఎందుకు దాఖలు చేయడం లేదో చెప్పడం లేదని వాపోయారు. కారణం చెప్పకుండా అరెస్టు చేయడం ప్రాథమిక హక్కుకు భంగం కలిగించడమేనని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కే సుదర్శన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇందిరా గాంధీ హయాంలో 1975లో ప్రకటిత ఎమర్జెన్సీ అమలు కాగా నేడు మోదీ పాలనలో అదే రీతిలో ప్రజాస్వామ్య సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మానవ హక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ దేశంలో కొనసాగుతున్న నిర్బంధకాండ ప్రమాదకర పరిస్థితులను సూచిస్తున్నదని వ్యాఖ్యానించారు. స్వేచ్ఛ లేని బతుకు అర్థరహితమని, దాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరించడం దురదృష్టకరమని అన్నారు. ప్రముఖ పాత్రికేయుడు కే రామచంద్రమూర్తి, ఆంధ్రజ్యోతి సంపాదకుడు కే శ్రీనివాస్ మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛ, భావ ప్రకటన స్వాతంత్ర్యంపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించడానికి జర్నలిస్టులంతా సమైక్య పోరాటం సాగించాల్సిన అవసరం ఆసన్నమైందని చెప్పారు.

### నగరంలో గర్జించిన జర్నలిస్టులు

మీడియా సంస్థలు, జర్నలిస్టులపై కేంద్ర ప్రభుత్వ ఉక్కుపాదాన్ని నిరసిస్తూ, గురువారం హైదరాబాద్‌లో జర్నలిస్టులు గర్జించారు.ఐజేయూ, టీయూడబ్ల్యూజే నేతత్వంలో, హెచ్‌యూజే, హైదరాబాద్ ప్రెస్ క్లబ్, నెట్‌వర్క్ ఆఫ్ ఉమెన్ ఇన్ మీడియా ఇండియా, తెలంగాణ ఫొటో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ చిన్న, మధ్య తరహా పత్రికలు, మ్యాగజైన్స్ అసోసియేషన్ల భాగస్వామ్యంతో భారీ నిరసన ప్రదర్శన జరిగింది. బషీర్‌బాగ్‌లోని టీయూడబ్ల్యూజే కార్యాలయం నుంచి ప్రారంభమైన ప్రదర్శన ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ సర్కిల్‌కు చేరుకుంది. ఆయా ప్రజాసంఘాలు, సామాజిక కార్యకర్తలు సంఘీభావం ప్రకటించారు.


1998 వ సంవత్సరంలో వినోద్ ఇక్కడ జాండీస్‌కి వైద్యం చేయించుకున్నాడు. ఇప్పుడు అదే నమ్మకంతో వాళ్ళ అత్తగారికి ఇక్కడే యాంజియోప్లాస్టీ చేయించాడు.

ఆనాడు అతను మంచి వైద్యుల చేతుల్లో ఉన్నాడు.
నేడు వాళ్ళ అత్తగారు కూడా మంచి వైద్యుల చేతుల్లో ఉన్నారు.

ఎందుకంటే, కొన్ని మంచి విషయాలు ఎప్పటికీ మారవు.




కేర్ హాస్పిటల్స్ ఎందరికో ఆత్మీయ నేస్తం మరియు స్నేహ హస్తం. గత 25 సం॥లుగా వేలాదిమందికి గొప్ప వైద్య సేవలు అందిస్తోన్న మహాసంస్థ. ఎందరిలోనో ఆత్మవిశ్వాసం నింపి, బాధలని, భయాలని పోగొట్టి, వారి జీవితాలలో కొత్త ఆశలు చిగురింపజేసింది. భారతదేశంలోని అగ్రగామి వైద్య నిపుణులచే, ప్రపంచస్థాయి అత్యాధునిక ఆరోగ్య, వైద్య పరిరక్షణా సేవలని అందిస్తోంది. అంకితభావంతో కూడిన వ్యక్తిగత శ్రద్ధతో సంపూర్ణ సంరక్షణను కల్పిస్తోంది. అందుకే, మా వద్ద వైద్యం చేయించుకున్న పేషెంట్స్, వారి కుటుంబాలకూ, సన్నిహితులకూ ఆరోగ్య సంరక్షణ కోసం మమ్మల్ని ఎంతగానో ఆదరిస్తున్నారు.

040 61 65 65 65
www.carehospitals.com

CARE HOSPITALS | 25+ YEARS OF REDEFINING CARE

తరతరాలుగా నమ్మకమైన సంరక్షణ.

బంజారాహిల్స్ | హై-టెక్ సిటీ | మలక్‌పేట్ | ముషీరాబాద్ | నాంపల్లి